# Visit of Minister of State for External Affairs Shri V. Muraleedharan to the Republic of The Gambia and the Republic of Senegal (1-5 November 2021)

October 27, 2021

# విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి శ్రీ వి. మురళీధరన్, రిపబ్లిక్ ఆఫ్ గాంబియా మరియు రిపబ్లిక్ ఆఫ్ సెనెగల్ పర్యటన (1-5 నవంబర్ 2021)

అక్టోబర్ 27, 2021

1. విదేశీ వ్యవహారాలు మరియు పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి (ఎంఓఎస్) శ్రీ వి. మురళీధరన్, 2021 నవంబర్ 1-5 తేదీల్లో రిపబ్లిక్ ఆఫ్ గాంబియా మరియు రిపబ్లిక్ ఆఫ్ సెనెగల్‌లో అధికారిక పర్యటన జరపనున్నారు. ఈ రెండు దేశాలకు ఆయన జరుపుతున్న మొట్టమొదటి పర్యటన ఇది.

2. 2021 నవంబర్ 1-2 తేదీల్లో తన గాంబియా పర్యటన సందర్భంగా, విదేశీ వ్యవహారాలు, అంతర్జాతీయ సహకారం మరియు గాంబియా ప్రవాసీయుల మంత్రి డా. మమదౌ తంగారాతో ఎంఓఎస్ ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహిస్తారు. అదేవిధంగా రిపబ్లిక్ ఆఫ్ గాంబియా అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ అదామా బారోను కూడా కలుసుకుంటారు. ఈ పర్యటన సందర్భంగా కొన్ని ఒప్పందాలు/ఎంఓయూలు కుదిరే అవకాశం ఉంది. గాంబియాలోని భారతీయ పౌరులతో కూడా ఎంఓఎస్ సంభాషిస్తారు.

3. 2021 నవంబర్ 4-5 తేదీల్లో తన సెనెగల్ పర్యటన సందర్భంగా, భారత్-సెనెగల్ మూడవ జాయింట్ కమిషన్ సమావేశానికి (జేసీఎం), విదేశీ వ్యవహారాలు మరియు సెనెగల్ ప్రవాసీయుల మంత్రి శ్రీమతి ఐసాటా టాల్ సాల్‌తో కలిసి ఎంఓఎస్ సహ సారథ్యం వహిస్తారు. రిపబ్లిక్ ఆఫ్ సెనెగల్ అధ్యక్షుడు గౌరవనీయ శ్రీ మాకీ సాల్‌ను కూడా ఎంఓఎస్ కలుసుకుంటారు. ఈ పర్యటన సందర్భంగా, సెనెగల్ రక్షణ మంత్రి శ్రీ సిదికి కాబా అలాగే ఇతర ప్రముఖులను సైతం ఎంఓఎస్ కలుసుకుంటారు. ఈ పర్యటనలో, కొన్ని ఒప్పందాలు/ఎంఓయూలు కుదిరే అవకాశం ఉంది. డాకర్‌లోని భారతీయ పౌరులను ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు.

4. గాంబియా మరియు సెనెగల్‌తో భారత్‌కు హృదయపూర్వకమైన, స్నేహపూర్వకమైన మరియు సుహృద్భావ సంబంధాలు ఉన్నాయి. గాంబియా మరియు సెనెగల్‌కు చెందిన యువతకు సామర్థ్యాలను

పెంపొందించడంలో అనేక ఏళ్లుగా భారత్ ముందంజలో ఉంటోంది. ఎంఓఎస్ పర్యటన ఈ రెండు దేశాలతో మన ద్వైపాక్షిక సంబంధాల జోరును కొనసాగించడంలో తోడ్పడుతుంది.

**న్యూఢిల్లీ**
**అక్టోబర్ 27, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.